

“రవణ”

మంగళ వాయిద్యాలతో సహా ఘెల్లుమంటూ పెళ్ళయేసరికి భళ్ళున తెల్లారింది. వాయిద్యగాళ్ళు వాద్యాలు మూటకట్టి సద్దుతున్నారు. మెత్తటి నిశ్శబ్దం ఏర్పడింది. తెల్లటి ఉదయాన చల్లటిగాలి వస్తూంటే పెళ్ళి జరిగిన ఆ తోటలో కళ్యాణశోభ వెల్లివిరిసింది. పిల్లలు నిద్రలేచారు. పెళ్ళిమంటపం శుభ్రం చేసి తరవాతి కార్యక్రమానికి సన్నాహాలు సాగిస్తున్నాడు వియ్యన్నగారు.

అందరూ ముఖాలు కడుక్కొని, కొందరు స్నానాలుచేసి మళ్ళా పందిట్లోకి చేరేసరికి, ఫలహారాల ఆకులు పరిచివున్నాయి. పెద్దవాళ్ళు పెద్దరుగుమీద విడిగా కూర్చున్నారు - పెండ్లికొడుకుతో మాట్లాడుతూ, పెళ్ళికొడుకు తమ్ముడు నరసు అక్కడికి చేరాడు కానీ వాళ్ళ మావయ్య గసిరాడు, “పెద్దవాళ్ళ మధ్య నువ్వెందుకురా సత్రకాయ వెధవా” అని.

పందిట్లో కూచున్న చిల్లర సత్రకాయలు ఫకాలున నవ్వారు. నరసుకి ఉక్రోశం వేసుకొచ్చింది. ఒక్కమాటు ఇటూ అటూ చూశాడు. అరునొక్కటి ఆలాపించాడు. కాళ్ళు నేలకేసి బాదుతూ గట్టిగా, అస్పష్టంగా తిట్టుకుంటూ వంటింటికేసి బయలుదేరాడు.

పెద్దరుగు చివరనే కూర్చున్నారు సుబ్రహ్మణ్యంగారు. పక్కనించి పోతున్న నరసు చొక్కా పట్టుకుని దగ్గరికి లాక్కున్నాడు. “లేదు బాబూ, ఏడవకూడదు. మొగాళ్ళు పైకి ఏడవరు. ఇక్కడ కూచో” అంటూ తనపక్క కూర్చోపెట్టాడు.

అరుగుమీద కూచున్న ఆరుగురు పెద్దలూ, పెళ్ళికొడుకూ బ్రహ్మాండం బద్దలయ్యేట్టు నవ్వారు - రిహార్సల్ వేసుకుని నవ్వుకి సిద్ధంగా వున్నట్టు.

నరసు ఏడుపు మాని బిత్తరపోయి చూశాడు. వాడికి సందేహం వచ్చింది - ఇపుడు వాళ్ళు నవ్వింది తననిచూశా, సుబ్రహ్మణ్యంగారు ఏదో అన్నదానికా అని. ఏమైతేనేం, తను పెద్దాళ్ళమధ్యన కూచున్నాడు. గర్వంగా చూశాడు పందిట్లో సత్రకాయలకేసి. కాని వాళ్ళంతా ఇడ్లీలోకి చట్నీ ఎక్కువ వేయించుకొనే గొడవలో పడివున్నారు. మళ్ళీ సుబ్రహ్మణ్యంగారివేపు చూశాడు. ఎందుకో వాడికి ఆయన్ని చూస్తే దేముడు జ్ఞాపకం వచ్చాడు. దేముడు మంచివాడు. దేముడు అందరికీ సాయం చేదుస్తాడు. ఆ మాటకొస్తే అసలు అన్నీ ఇచ్చేది దేముడే. నీరు కావి పంచె కట్టుకున్నాడాయన. కోలగా దోసకాయలావున్న పెద్దముఖం వాలి గుబురుగా వున్న మీసాలు. చక్కగావున్న పళ్ళు, కళ్ళుకూడా చాలా నచ్చాయి నరసుకి. సుబ్రహ్మణ్యంగారు ఎప్పుడూ ఏడవరుగా మోసు. ఆయన ఏడిస్తే, కోప్పడితే ఎలా వుంటుందో వాడికి తోచలేదు. ఎప్పుడూ నవ్వుతూ, పలకరిస్తున్నట్టుంటాయి ఆయన కళ్ళు.

అరుగుమీదకూడా ఇడ్లీన్లు వచ్చాయి. మడిగట్టుకున్న వంటబ్రాహ్మడు తెచ్చాడు, వేరే ‘ఫిషల్’ గిన్నెలో. ఆకులువేసి మంచి మంచి ఇడ్డెనలు, విరిగిపోనివి పెట్టాడు. పచ్చడికూడా చాలా వేశాడు. వాళ్ళన్నయ్యకి మాత్రం వెండిప్లేటులో పెట్టాడు. నరసు అన్నకేసి చూశాడు. వాడు తనకేసి చూడలే. అబ్బో వాడికింత గొప్ప! ఎలాగయితేనేం వాడొక్కడికే పెళ్ళయినట్టు.

సుబ్రహ్మణ్యంగారు వీపుతట్టారు. “ఊ! కానీ” అంటూ. అందరూ తింటున్నారు. వంటబ్రాహ్మడు మాత్రం వాగుతున్నాడు- “అయ్యా మీకండీ...అయ్యా మీకు... ఒక్క జత...అయ్యా మీకండి సుబ్రహ్మణ్యంగారు...మొహమాటపడకండయ్యా...అహాఁ. మీరు పారేసినా సరే వేసితీరతా - ఎలా పారేస్తారో”

సుబ్రహ్మణ్యంగారు నవ్వారు “ఎందుకయ్యా ఆ బలవంతం. కావాలని ఏడుస్తున్న కుర్రవెధవల కెయ్యరాదూ! నాకు చాలు.”

నరసు ఎడంపక్కనుండి నవలబడుతున్న ఇడ్డెనుగల నోరు ఏదో అంది. నరసు చూశాడు, పక్కకి-సినిమా పాటలు రాశానని చెప్పే జనపాలకవి. పూర్వాశ్రమంలో ఈయనది పొరుగూరే. హఠాత్తుగా మాయమైపోయాడు. తరవాత పట్నంలో సినీమా కంపెనీలో అన్నయ్యకు కనపడ్డాడు; పెళ్ళికొడుకు ఫ్రెండు. చాలామంది తనవేపు చూడగానే జనపాల కవి ఇడ్డెను మింగేసి అన్నాడు. “ఆ మాట నిజమేనండి”

“ఏమాట?” అన్నారు సుబ్రహ్మణ్యంగారు.

“అదే. అదే. ఇపుడు మీ రన్నది”

“నే నేమన్నాను?” సుబ్రహ్మణ్యంగారు చాలా అమాయకంగా అడిగి మంచినీళ్ళు తాగుతున్నారు.

“హిహి...హి......అదేనండి. మొహమాటం సంగతే. మీ రన్నది నిజమేనన్నా”

అందరూ సుబ్రహ్మణ్యంగారి వేపు చూశారు. ఏమంటారో నని. నెమ్మదిగా గ్లాసు కిందపెట్టి ఆయన అన్నారు “నేనన్నది నిజమేనని నువ్వంటూనంటావ్”

“ఆ! అంతేనండి” అన్నాడు కవి.

“ఐతే ఇపుడు నే నన్నది నిజం కాదన్నదెవరు?”

అంతా గొల్లున నవ్వారు. నరసుకూడా

నవ్వాడు. కవి సకిలించాడు. పెళ్ళికొడుకు మంచినీళ్ళగ్లాసు అడ్డం పెట్టుకున్నాడు కాబట్టి నవ్వాడో లేదో నరసుకి తెలీలా.

గోజూ పేపరు చదివే పంచాయితీబోర్డు మెంబరు ఆవలిస్తూ అన్నాడు.

"హాఁ! ఏవిడోశంట్లి! హా య్! మనం ఉన్నవాళ్ళం తిన్నంత తిని పారేస్తున్నాం. లేనివాళ్ళు మనం పారేసినంత దొరికితే చాలని ఏడుస్తున్నారు. ఏవిడో! మరీ కరువొచ్చి పడిపోయిల్దీ......నెహ్రూ ఏదో చదువుతాడు ప్రణాళికలు"

ఎవరూ మాట్లాడలే.

జునపాలాయన ఏదో అనబోయాడు. కానీ అందరూ సుబ్రహ్మణ్యంగారివేపు చూస్తున్నారని వూరుకున్నాడో, లేతేలే ఏమీ తట్టక ఊరుకున్నాడో, మొత్తానికి ఊరుకుని, వేళ్ళాడుతున్న జునపాలకేసి దూచుకుంటున్నాడు.

సుబ్రహ్మణ్యంగారిలో విజ్ఞత వుందని అందరికీ తెలుసు. ఆ వెలుగు ఆయనకళ్ళల్లో అందరూ యిపుడు చూశారు.

ఈ సంగతి సుబ్రహ్మణ్యంగారు గ్రహించారు. అదే ఆయన గొప్పతనం. అడిగించుకొని మరీ చెబుతాడు.

పంచాయితీ మెంభరు కొంచెం జంకాడు. జునపాలాయనకి జరిగిన సన్మానమే తనకి జరుగుతుందని.

సుబ్రహ్మణ్యంగారన్నారు "ఆఁ! అదేం మాటలెండి. ఉన్నవాళ్ళు వున్నది తిన్నదాకా నమ్మకమేదీ! ఇంగ్లీషువాడు అననే అన్నాడు - చేతిముద్ద నోటికి కెక్కడాని కెన్ని అవాంతరాలో అని. ప్రాప్తం వుండద్దండీ ప్రాప్తం!"

కొందరు "హుఁ" అన్నారు ముక్కుతో. ఇద్దరు పెదిమలు విరిచారు. ఇద్దరికిలించారు.

షావుకారు శేషయ్య గొంతుక వినపడింది ఏమిటా! అని నరసు కుడివైపు చూచాడు. పెళ్లికూతురు అత్తయ్య గొంతుక అది. ఆవిడ కాఫీ తెస్తూ సుబ్రహ్మణ్యంగారి సూక్తులు విన్నదై, ఓపిక తెచ్చుకున్నదై ఈ విధంగా అన్నదైనది.

'హుఁ! అంతే బాబూ! ప్రాప్తం ఉండద్దూ! ప్రాప్తం!" సున్నితంగా సన్నంగా అనాల్సిన వాక్యం కాస్తా, పెళ్లి గోలలో వెలుగు రాచుకపోయిన గొంతుక కోమటి శేషయ్యాని గుర్తుకు తెచ్చింది. ఏమనుకుందో, ఆవిడ హఠాత్తుగా ఆవాక్యం త్రవేసి "కాఫీ పుచ్చుకోండి బాబూ" అంది రహస్యం చెబుతూన్నట్టు.

సుబ్రహ్మణ్యంగారు ధనియాల కాఫీ తీసుకొన్నారు: రెండు గుక్కలు తాగి శూన్యంగా చూశారు.. లేకపోతే ఆలోచనలో వున్నారో!

పంచాయితీ మెంబరు నసిగాడు.

సుబ్రహ్మణ్యం గారన్నారు "ప్రాప్తం వుండొద్దూ. జ్ఞాపకం వుందో లేదో మీకు. ఆ మధ్య అన్నిటి మీద కంట్రోళ్ళు-పప్పుల దగ్గరనించీ కరువు. ఆఖరికి ఇడ్లీ కూడా 'బాన్' చేశారు. మొహం వాచాం ఇడ్డెనుకీ, మినపరొట్టికీని. యుద్ధం రోజుల సంగతి నే చెప్పేది. అప్పుడు పట్నంలో వున్నా. పదిరోజులు పనిమీదవెళ్ళా. మా మేనత్త తోటి కోడలు మొగుడు అక్కడ పని చేస్తున్నాడు. వాళ్లింట్లో బస" కాఫీ చల్లారిందేమో గడగడ తాగేశారు. పెళ్లికొడుకూ జునపాలాయనా సిగరెట్లు ముట్టించారు. నరసు హఠాత్తుగా లేచిపోయాడు. తోటలో వాళ్ళబావ బీడీ తాగుతూంటే దగ్గరగా చూడడానికి. బావ మంచివాడు.

"ఆయ" అన్నాడు పంచాయితీ ఆయన పంచబిగించి.

"అతగాడి పేరు రామావతారం. అవతారం అనే వాళ్ళం. ఏదో గుడ్డల కంపెనీలో పనిచేసేవాడు. ఒకి వెర్రిబాగులవాడు లెండి. అతగాడి పెళ్ళాం శాంతమ్మవుండే-



గుమ్మంలో కాలెట్టగానే ఆవిడడిగింది. "ఏమండి మినువులేవీ "మినువు లేమిటి?" బిక్కమొహం పెట్టాడవతారం.



"అరెరె! అందులో ఫిల్ము లేదోయ్!"

"లేకపోతే లేకపోయిందిలే! ఇప్పుడు ఫిల్ము లోడ్ చేసేవా ఆ పాత్రరాల జంట కదలకుండా అల్లా కూర్చుంటాయా మరి?"

# ★ ప్రాప్తి ★

మహా యిల్లాలు. చల్లటి వేళ తలుచుకో వాలి..." సుబ్రహ్మణ్యంగారు ఒక పట్టుపట్టారు. పంచాయితీ ఆయన మరో పట్టడిగి మంచి చేసుకున్నాడు.

కాఫీ తెచ్చిన పిన్నిగారు చిన్నరుగుమీద కూచుని "హుఁ! అంతేనండి" అని బొంగురు గొంతుకతో ఆఫ్రికా కోకిలలాగ అన్నది. వరుసు వాళ్ళ బావ బీడీ కాల్చడం పూర్తిగా చూసేసి గాలిదుమారంలా వచ్చి సుబ్రహ్మణ్యంగారి దగ్గర కూచున్నాడు. ఆయన వాడ్ని దగ్గరకు తీసుకుని జుట్టు నిమురుతూ అవతారం కథ సాగించారు.

"పాపం ఏం చేసేదో ఎలా తెచ్చేదో అన్నపూర్ణాదేవిలాగ పుష్టిగా అన్నం పెట్టేది. నేనో పదిరోజులున్నా లెండి. కరువా కాటకనా అన్నారు. ప్రతిదానికీ కంట్రోళ్ళే. మాంచి యుద్ధం రోజులు... నిజంగా అబ్బాయ్! చెబుతా విను. తెల్లవాళ్ళూ తెల్లవాళ్ళూ చేసుకునే యుద్ధం పట్నంలో వున్న బియ్యం, మినప్పప్పు, కిరసనాయిలుతో కొడుగడా అనిపించేది. కొన్నాళ్ళపాటు హోటళ్ళలో కూడా ఇడ్డెనలు బర్తరఫ్ చేశారు. ఇంటాబయటా కూడా ఇడ్డెన్లు లేక ప్రాణానికి మహా ఇదై పోయేది సుమా... నేను వచ్చేసే ముందర కాబోసు. ఏదో పండుగొచ్చింది. పండుక్కి పొద్దున్న ఇడ్డెనలు మధ్యాన్నం మినప రొట్టే, ఆవడలూ తిని తీరాలన్నాడు అవతారం. వాడి పెళ్ళాం నవ్వింది. "ఏదో శాస్త్రం చెప్పినట్టుందండీ" అంటూ.

అవతారం ధీమాగా నవ్వాడు.

"హుఁ! నీకేం తెలుసే. సాయంత్రానికి అడ్డెడు మినుములు తేపోతే చూడు. మా ఆఫీసులో అందరికీ చెప్పేను. నాలుగైదు దుకాణాల వాళ్ళకీ, ఇద్దరు హోటలువాళ్లకీ. ఆఁ! ఎల్లుండి పండక్కి నువ్వు మినపరొట్టె చేస్తావు-నేను తేనె ముంచుకుని తింటాను" అన్నాడు గుర్లెగరేస్తూ.

"ఐతే బ్లాకులో తెస్తావుటోయ్?" అన్నా నేను.

"అబ్బే బ్బే. పలుకుబడి లెండి" అన్నాడవతారం మళ్లీ గుర్లెగరేస్తో.

అవతారం పెళ్ళాం అంది తిప్పుకుంటూ "ఆఁ! పలుకుబడి కేం లెండి, చాలా వుంది గాని, డబ్బు తగలేసి కొనబోకండి. నేను శేరు కొన్నాను నిన్న సాయంత్రం".

అవతారం మూర్ఛబోయినంతపని చెయ్యబోయి ఆఫీసుకి టైమవుతోందని, కోటేసుకుంటూ చేతనైనన్ని వాక్యాల్లో పెళ్లాన్ని ఎడా పెడా వాగిదేసి బయటికిపోయాడు. నేను బజారుకెళ్లాను - ఏదేనా కొందామని. ఆ మూడో నాడే పండగ.

చంకలెగరేసుకుంటూ ఆఫీసుకెళ్ళాడవతారం. సరే ఒంటిగంటకి హోటలు కెళ్ళాడట టిఫిను తిందామని. రెండుగంటలకి ఆఫీసుకొచ్చేసరికి అత గాడిబల్లమీద ఓడాల్డా డబ్బా వుందట. ఆఫసులో తోటి ఉద్యోగులు, అవతారం స్నేహితులు ఆ డబ్బా చుట్టూ నుంచుని ఊహూ! మురిసి ఇదైపోతున్నారు. అవతారం రాగానే అందులో ఐదారుగురు బండి తోలేవాడి చప్పుడు చేశారు.

"కొట్టవయ్యా ఛాన్సు - మినపరొట్టె ఛాన్సు"

అవతారం తెల్లబోయి చూశాడు. పెద్దమనిషిలా కనబడే మరో ఆయన అన్నాడు. "ఏమయ్యా ఎవరికో చెప్పావుటగా - మినుములు కావాలని. తెచ్చిపెట్టి పోయాడు. డబ్బుకి తరవాత వస్తాడట. "నాకు సగం యిద్దూ" అని. అవతారం సంతోషాశ్చర్య సంభ్రమావతారాలను వరుసక్రమంలో దాల్చాడు. ఇంట్లో మినుములున్న సంగతి వాళ్లకి చెప్పేసి ఇవి అమ్మేద్దామనుకున్నాడు. కానీ నోరురాలే. చవటనవ్వు నవ్వాడు అవతారం. "ఆ! ఇన్నాళ్లనించి మినపరొట్టికి వెంగెట్టుకున్నాయన మనకెందుకిస్తాడులే" అన్నాడాయన. అంతా వాళ్ళవాళ్ళ పనులకి సర్దుకున్నారు.

సాయంత్రమయింది. డబ్బా చంకనెట్టుకుని బయల్దేరాడింటికి. బస్సుస్టాండుదగ్గర నించున్నాడు. అవతారం పొరుగింటాయన హఠాత్తుగా తటస్థించాడు. ఆయన 'ఏమండోయ్'అంటే ఈయన 'ఏమండీ'అన్నాడు. తరవాతాయన 'ఏమిటి విశేషా' లంటే, ఈయన 'ఆఁ! ఏముంటాయ్ విశేషా'లన్నాడు. ఇద్దరూ 'ఊఁ!' అన్నారు. ఊరుకున్నారు. ఆయన్ని చూస్తే అవతారానికి ప్రేమ ప్రకోపించింది. సినిమాలో ఇరుగు పొరుగులపాట గుర్తుకొచ్చింది. తన కెలాగా యింట్లో మినుములున్నాయికదా! ఇపుడు తనడబ్బాలో రెండుశేర్లుంటాయి. ఇంటి

దగ్గరవి యిూయనకి స్తే?.....పిల్లలవాడు, పాపం తింటాడు. అయినా పూరికే గాదుగా.

అవతారం అడిగాడు "ఏమండీ మినుములు కావాలా" అని.

తృప్తిపడ్డాడుఆయన. ఆయనపేరు రామారావు. అవతారంవివరించాడు. 'ఈ డబ్బాలో అడ్డెడున్నాయండి. ఇంటిదగ్గర ఓ శేరున్నాయి. మీకొక్కవలిస్తే ఆ శేరు తీసుకో వచ్చు' రామారావుగారి కృతజ్ఞత కళ్లంట కారిపోయింది.

బస్సొస్తోంది. ఎవడో ఇంతలో అవతారం కోటుట్టుకుని లాగాడు. వెనక్కి తిరిగాడు అవతారం. వాడన్నాడు "మీతో ఒక్కమాట"

అవతారం సందేహించాడు.

"చాలా అర్జంటు"

అవతారం బస్సువేపు చూశాడు. రామారావు బస్సులో వున్నాడు. మీ కెళ్లండి నేనొస్తా వెనకనించి" అన్నాడవతారం. బస్సు వెళ్లింది.

"ఊఁ! ఏమిటయ్యా?"

"అహా.....వేరేంలేదు. మీదగ్గర మినుములు నాకు అమ్ముతారా అని."

ఛర్రుమన్నాడవతారం. నేనెందుకమ్మాలయ్యా? అమ్మడం ఎందుకు. ఎందుకమ్మటం?"అని.

అంతా అనవిచ్చి వాడన్నాడు. "రెండు శేర్లకీ అయిదురూపాయిలిస్తా. డబ్బాకి పావలా కూడా"

పాతిక క్షణాల్లో అవతారం ఆలోచించాడు. ఎలాగైనా అయిదురూపాయి లయిదురూపాయిలే! రామారావుగారికి ఎగేసి ఇంట్లో శేరుతోటే తాను మినపరొట్టి తినొచ్చు. ఈ అయిదూ మరోకందుకుంటాయి.

"ఊఁ!" అన్నాడు.

అవతలవాడు అయిదు రూపాయాల కాయితమిచ్చి డబ్బా పుచ్చుకున్నాడు. వెంటనే బస్సెక్కాడు.

అవతారం కాఫీతాగొచ్చిబస్సెక్కాడు.

ఆరుగంటలయింది అవతారం యిల్లు చేరే సరికి. నే నరుగుమీద కూర్చున్నాను. అతడి భార్య గుమ్మంలో నించుంది. అవతారం గబగబా వచ్చేస్తున్నాడు. గుమ్మంలో కాలెట్టగానే ఆవిడడిగింది.

"ఏమండీ మినుపులేవీ?"

"మినుపులేమిటి?" విక్కమొహం పెట్టాడవతారం.

"అదేనండీ! మీ కాఫీసులో ఎవరో యిచ్చిపోయిన అడ్డెడూనూ"

"నీకెవరు చెప్పారు?"

"పొరుగింటి రామారావుగారు మీకు కనబడ్డార్టగా" బస్సుస్టాండులో! ఇంటిదగ్గర శేరూ యిస్తానన్నారట. పాపం వచ్చి అడిగాడు. 'అమ్మా! ఆయనెప్పుడొస్తారో ఏమిటో, ఆగింజలిప్పుడే యిప్పిస్తే బాగు చేయించి నాసేయిస్తాను' అన్నాడు. సరే ఆ శేరూ యిచ్చి పంపేను.........ఊహూ ఇదైపోయాడు వెర్రిబాగులాడు. పాపం. పిల్లలవాడాయె"

అవతారం ఆముదం తాగిన మొహం పెట్టాడు. తక్షణం తాగినకోతిలా తందనాలాడాడు. కోటు చింపేసుకోబోయి ఎందుకులే అని వూర్చుకుని పర్సు చొక్కా జేబులో పెట్టుకుని కోటు కింద పారేశాడు. "అడిగి తెచ్చెయ్ వాడ్ని మినుపులు" అన్నాడు. "అసలు ఆడాళ్లతో వచ్చి మాట్లాడ్డానికి సిగ్గుండద్దా" అన్నాడు.

అతికష్టంమీద ఆవిడా నేనూ వూరుకోబెట్టాం. "తప్పయ్యా వాళ్లు వింటే బావుండదు...అసలు యిచ్చింది మళ్లా పుచ్చుకోడం మనవంశంలో నేలేదు" అని.

అవతారం వుపసంహరించుకున్నాడు.

"......ఇడ్డెన్లూ, ఆవడలూ, గారెలూ - ముఖ్యంగా మినపరొట్టి అన్నీ హూత్! పండగ ఎంపెగ్గింది."

సుబ్రహ్మణ్యంగారాగారు అందరికేసీ చూశారు. అవతారంబాధ ఎవరెవ రర్థం చేసుకున్నారోనని. అందరూ అఖండంగా అర్థంచేసుకున్నారు. తలకాయలాడించారు. చ్చొ! చ్చొ! లు కొట్టారు. పంచాయితీ మెంబరుమాత్రం తన సానుభూతిని వాక్యీకరించాడు. "రెంటికీ చెడ్డరేవడు పాపం!" అంటూ.

సుబ్రహ్మణ్యంగారు నవ్వారు. ఆయన నవ్వులో విజ్ఞతా, గర్వం పొంగి పొర్లాయి. "మీకిది మహాచిత్రంగా వుండచ్చు. ఇలాటివి నేను చాలా చూశా లెండీ" అన్న అనుభవశాలి హోదా వెల్లివిరిసింది.

సుబ్రహ్మణ్యంగారు కథ సాగించారు.

"అక్కడితో అయిందీ! అవతారం పండుగనాడు మతిపోయిన వాడిలా అయిపోయాడు. తెల్లవారుజామున పక్కింట్లో పిండిరుబ్బినచప్పుడు అవతారానికి మేలుకొలుపు. పిల్లరాగాలు ఉపశ్రుతులు. ఇతగాడు ఊహల పెరట్లో కెళ్లడం, యింట్లోకి రావడం. పదింటికి గారెలు ఘుంయ్యి ఘుంయ్యి మన్నాయి పక్కింట్లో.

అవతారం మరోమాటు పెళ్ళాంమీద కంయ్యిమన్నాడు. పన్నెండింటికి మళ్ళా రోలుగొడవ. అవతారం విసుక్కున్నాడు. 'ఏమిటి వెధవగొడవ. ఇల్లుఖాళీచేసి పొమ్మను వాణ్ణి' అని.- రెండింటికి మినపరొట్టి సన్నాహాలు ప్రారంభం. అందులోకి ఏది నంచుకోవాలన్న విషయంపై యింటిల్లిపాదీ మధ్యా వాగ్వివాదాలు సాగుతున్నాయి. అవతారం మండిపడ్డాడు. 'ఎలాగయితేనేం చేశారు మినపరొట్టె. దీనికి పెద్దగొడవా!' అన్నాడు. వెధవసొద అన్నాడు. వాళ్ళకి తనమీద కసి అన్నాడు. అసలిదంతా తన భార్యా పక్కింటాయనా పన్నిన కుట్ర అన్నాడు. "అమ్మా నాకు తేనెకావాలి" అంటూ ఓ కుర్రవెధవ పక్కింట్లోంచి గావుకేక పెట్టాడు. దాంతో అవతారం నరసింహావతారం ఎత్తాడు. హఠాత్తుగా ఏదో జ్ఞాపకమొచ్చి సామాను గదిలోకి వెళ్ళాడు. బీరువా తలుపుతీసి తనివాళ తినవలసివున్న మినపరొట్టెలోకి నంచుకునేందుకు తెచ్చుకున్న తేనె సీసా చూశాడు. గొల్లుమన్నాడు. బావురుమన్నాడు. నానాధ్వనులూ చేశాడు. ఎలా అయితేనేం, పెళ్ళాం బలవంతాన నాలుగు చారు మెతుకులు ఎంగిలిపడ్డాడు."

పాపం! అన్నారయిదుగురు జాలిగా. ఇద్దరు రావలించారు. నరుసుకిమాత్రం భలే కోపం వచ్చింది. 'వాళ్ళు కాస్త పంపకూడదా ఏం' అన్నాడు.

"అదీ అయింది! వాళ్ళు పంపించె సపేమిరా తిననన్నాడవతారం. అతగాడొద్దన్నాడని ఆవిడా, వాళ్ళిద్దరూ వద్దన్నారని నేనూ, ఆ కాస్త అలా వుంచేశాం" అన్నారు సుబ్రహ్మణ్యంగారు విషాద స్వరంతో.

* * *

మళ్ళీ కథ సాగించారు.

"సరే మర్నాడవతారం ఆఫీసుకెళ్లాడు. అందరూ అడిగారట మినపరొట్టెలావుందని. ఈ గొడవంతా వాళ్ళకెందుకు చెప్పడం అని అవతారం, తన చిన్నవుడు కవిత్వం యావత్తూ గుర్తుకు తెచ్చుకుని, మినపుల్లో

(56-వ పేజీచూడండి)

ఒక గంటలో యౌవ్వనము
కామస్తంభన
ధాతుపుష్టి, సంసారసుఖము విచ్చుటలో సాటిలేనిది నిరాశచెందిన వృద్ధులయందు శక్తి, ఉత్సాహము నిచ్చును. రు. 2-8-0.
మదన మంజరి ఫార్మసీ
184, వైనాబజారు రోడ్డు. మద్రాసు.
బెజవాడ-శ్రీనివాస మెడికల్ స్టోర్స్-పార్కురోడ్డు
రాజమండ్రి-ఈశ్వరదాస్ & కో. మెయిన్ రోడు
నెల్లూరు:- ఆర్యన్ ఫార్మసీ-ట్రంకురోడ్డు
ఇతర కేంద్రాల్లో ఏజెంట్లు కావాలి.



జూన్ నెల 2 వ తేదీ బ్రిటిష్ సింహాసనానికి పట్టాభిషిక్తురాలైన
ఎలిజబెత్తు రాణి

## ★ కాలక్షేపం ★

(5-వ పేజీ తరువాయి)

యీ పట్టణం తలమానికం కావాలంటే, అందుకు తలనూనె ఖర్చు చాలా అవుతుంది. హేరాయిలు ఖర్చుకు (*Hair oil* ఖర్చుకు) రాయలసీమ వెనుకంజ వేయదు కాబోలు. హే! రాయలుసీమా! హేరాయిలు ఖర్చు సీమా! అని స్మరించవలసి వస్తోంది. ఈ కరువుసీమ మనకు లేకుండా తొలగిపోయింది అని గత బడ్జెటు సమావేశంలో శ్రీమాన్ రాజగోపాలాచార్యుల వారు అన్నారు రాయలసీమ అంతే రవ్వంత అయినా గౌరవం లేకుండా.

ఢిల్లీ ప్రభుత్వం ఆరుకోట్లకు పైగా అప్పు యివ్వాలి. కర్నూలు నగరానికి కనకాభిషేకం జరగాలి.

"అప్పిచ్చువాడు మనకిక
చొప్పడకున్న ట్టియూరు
చొరకుము సుమతీ!

ఇదే మంచిబుద్ధిగలవారికి నీతి-ఇదే మంచిబుద్ధిగలవారికి రాజనీతి— ★

## ★ ప్రాప్తి ★

(9-వ పేజీ తరువాయి)

చేయబడుతున్న, చేయబడబోయే, చేయడానికి వీలుగా వున్నవి వివిధరకాల పిండి వంటల వివరాలు వర్ణించాడు. పట్టు తేనెతో, పంచదారతో, అవకాయతో మినపరొట్టె ఎంతెంత బావుంటుందో ధారాళంగా వర్ణించాడు. హఠాత్తుగా ఆగి వెనక్కి చూశాడు, ఎవరో చిరునవ్వు నవ్విన అలికిడయి. మళ్లా యిటు తిరిగాడు, యిటెవరో నవ్వారని. ఒక్కసారిగా చుట్టూ వున్న తోటి వుద్యోగులంతా పగలబడి నవ్వారు."

సుబ్రహ్మణ్యం గారు ఆగి, వూపిరి పీల్చుకుని నెమ్మదిగా అన్నారు "కిరాతార్జునీయం చదివారూ? ఈశ్వరుడూ, అర్జునుడూ కూడా ఒక్కసారే గురి చూసి వేసిన బాణాలు వరాహాని కేడాపెడా తగలంతోటే, ఆయొక్క వరాహం నొప్పి కన్నా ఎక్కువయిన ఆశ్చర్యం తట్టుకోలేక, నొప్పి సంగతి దేము డెరుగు, అసలు బాణం ఎటునించొచ్చిందో కనుక్కోవాలని అటూ యిటూ, యిటూ అటూ, మళ్లా అటూ యిటూ మహావేగంతో తలతిప్పి చూసిందట. ఆ పుస్తకం రాసిన కవి అంటాడూ, ఆ సమయంలో గనక ఎవరోగనాద్రయినా చెట్టెక్కి చూసినట్టయితే, ఆ పందికి రెండు తల లున్నాయని ఆశ్చర్యపోనూ, అని......అదుగో నయ్యా-అల్లదే! సరిగ్గా అంతే, ఆవేళ అడివిలో ఆ వరాహం, యివాళ మళ్ళా ఆఫీసులో అవతారం, తల సమానవేగంతో ఆడించాడు. అందరూ నవ్వుతున్నారని నిర్ధారణగాగానే అవతారం తల ఆగింది. బిత్తరపోయి చూశాడు. పెద్ద గుమాస్తా అన్నాడు చివరికి. "చాల్లేవయ్యా అవతారం! మరీ పొకడలు పోతున్నావ్ మినపరొట్టె కవిత్వంలో. నీ కసలు మినువు లెక్కడ దొరికాయంట? ఆవేళ డబ్బాలో పోసి నీకిచ్చినవి మినువులు కావని యింటి కెళ్ళగానే తెలీలా? మేమే దాంటో గంట్రడిసుక పోసిచ్చాం తమాషాకి. మామీదే కవిత్వం వెలిగిస్తున్నావ్" అంటూ నిల్దీసి అడిగాడు.

అవతారం ఏడవబోయి నవ్వేశాడు గబుక్కున. ★

PARIS PILLS

పోగొట్టుకొన్న వీర్యశక్తిని, ఉత్తేజాన్ని తిరిగిపొందుటకు అత్యద్భుత సాధనము... పరిపూర్ణనవయవ్వనము. సంపూర్ణ వీర్యంకలిగించి, దాంపత్యసుఖములో నూతనానందం కలిగించును.



16 మాత్రల సీసా రు. 3/-
పోస్టేజి ప్యాకింగు ప్రత్యేకం.

P. NATH & COMPANY
Goregaon, BOMBAY.

వివాహమైనవారికి వరప్రసాదము.
ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయండి.

No. 103

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu ChettySt, Madras